http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 1 డిసెంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# అభివృద్ధిని అడ్డుకోవద్దు



- బీఆర్ఎస్ మోసం చేసింది..
- రైతులకు పండుగ తెచ్చాం..
- కేసీఆర్, మోదీకి సీఎం రేవంత్ సవాల్
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉండొచ్చు...
- పరిశ్రమల కోసం భూసేకరణ చేయవద్దా?
- పరిశ్రమ కోసం 1,300 ఎకరాలు సేకరించవద్దా? అని నిలదీత
- రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్న సీఎం
- బూర్గుల తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం వచ్చిందన్న రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్**

కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉందని, కానీ పరిశ్రమల కోసం 1,300 ఎకరాల భూమి మాత్రం సేకరించవద్దా? అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని పిలుపునిచ్చారు. రైతు బిడ్డగా పాలమూరు రైతుల కష్టాలు తనకు తెలుసునని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడవద్దని అన్నారు. రుణమాఫీపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. అమిస్తాపూర్‌లో రైతు పండుగ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. రైతుల కోసం రూ.54 వేల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. రైతుల కోసం ఇంకా కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతేడాది నవంబర్ 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని తెలిపారు. దొరల గడీలను కూల్చారని చెప్పారు. పాలమూరులో కృష్ణమ్మ పారుతున్నా ప్రజల కష్టాలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం ముంబై, హైదరాబాద్‌కు వలసలు పోయే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. డెబ్బై ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఇప్పటి వరకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నవంబర్ - మిగతా3లో



## బీభత్సం సృష్టిస్తున్న ఫెంచల్

- ఫెంగల్ ప్రభావంతో భారీ వర్షాలు..
- హైదరాబాద్ నుంచి విమానాలు బంద్
- ఈ ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు
- ఏపీ తిరుపతిలోనూ విమానాల రాకపోకలపై ప్రతికూల ప్రభావం
- దాంతో హైదరాబాద్ నుంచి నడవాల్సిన విమానాలు రద్దయ్యాయి.

**హైదరాబాద్**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారింది. ఈ తుఫాను ఇవాళ పుదుచ్చేరికి దగ్గరలో తీరం దాటుతుందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో చెన్నైలోని విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. అలాగే, ఏపీ తిరుపతిలోనూ విమానాల రాకపోకలపై ప్రతికూల ప్రభావం పడింది. దాంతో హైదరాబాద్ నుంచి నడవాల్సిన విమానాలు రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన - మిగతా3లో

## షార్ట్ బ్రేక్

- కలకలం రేపుతున్న కేటీఆర్ ట్వీట్
- రాజకీయాల నుంచి కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం
- కొన్నిరోజుల పాటు రాజకీయాల నుంచి బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నాని.. దీని కారణంగా ప్రత్యర్థులు మిస్ అవ్వరు కదా అంటూ పోస్టు
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని వివిధ జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను పెట్టి ప్రతి గ్రామ కార్యకర్త పాల్గొనేలా ప్లాన్



**హైదరాబాద్**

రాజకీయాల నుంచి కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించారు. ఎన్నికలు మొదలుకొని తీరిక లేకుండా రాజకీయాల్లో బిజీగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కొన్ని రోజుల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారు. - మిగతా3లో

## ఐదో తేదీన మహా ది కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారం!



- డిసెంబర్ 5న మహారాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారం!
- బీజేపీ సీనియర్ నేత వెల్లడించినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో వార్తలు
- సీఎం రేసులో ఫడ్నవీస్ ముందున్నారన్న బీజేపీ సీనియర్ నేత
- డిసెంబర్ 5న ఆజాద్ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందన్న నేత

## మీ అనుమానాలు నివృత్తి చేస్తాం




- కాంగ్రెస్ ప్రతినిధులకు ఈసీ పిలుపు
- ఆ పార్టీ ప్రతినిధి బృందాన్ని డిసెంబర్ 3న తమను కలవాలి
- ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి
- కాంగ్రెస్ ప్రతినిధుల అనుమానాలను వినడంతో పాటు రాతపూర్వకంగా సమాధానం ఇస్తాం"

# బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలి



- కష్టపడిన అవకాశం
- పార్టీ కేడర్‌కు పీసీసీ చీఫ్ కీలక సూచన
- కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుంది
- రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవుల్లో అవకాశం కల్పిస్తాం
- అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళది
- బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారు

**హైదరాబాద్**

పార్టీలోని కింద స్థాయి నాయకుల కష్టంతోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు (టీపీసీసీ) మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కష్టపడిన నాయకులకు పార్టీలో తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీలోని నేతలకు అన్ని రకాల పదవులల్లో అవకాశం కల్పిస్తామన్నారు. శనివారం గాంధీభవన్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని మంచి పనులు చేసిన.. బీఆర్ఎస్ నేతలు మనపై అబద్ధాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పబ్బం గడుపుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను - మిగతా3లో



## పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి

- సమాఖ్య నిర్మాణంలో, పతి భాగం ప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలి
- ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుంది
- ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తాం

# సవతి కూతురుపై అత్యాచారం..

# ఒక వ్యక్తికి 141 ఏళ్లు జైలు శిక్ష



**తిరువనంతపురం:** ఒక వ్యక్తి సవతి కూతురుపై పలు ఏళ్లుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. విచారణ జరిపిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుడికి 141 ఏళ్లు జైలు శిక్ష విధించింది. (%మీుఅ +వం 141⁻ముతీ ౹ాతీఅంశీఅ ూవత్‌వఅవ%) కేరళలోని మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. తమిళనాడుకు చెందిన కుటుంబం పని కోసం కేరళకు వలస వచ్చింది. అయితే 2017 నుంచి 2020 వరకు సవతి తండ్రి సవతి కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తల్లి ఇంట్లో లేనప్పుడు ఆ బాలికపై అత్యాచారం చేసేవాడు. కాగా, బాధిత బాలిక ఈ విషయాన్ని తన స్నేహితురాలికి చెప్పింది. ఆమె సూచనతో సవతి తండ్రి అకృత్యాలను తల్లికి వివరించింది. దీంతో 2021లో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో సవతి తండ్రిని అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతోపాటు, ఐపీఎస్, జువెనైల్ జస్టిస్ చట్టాల్లోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. 2022లో బెయిల్‌పై విడుదలైన ఆ వ్యక్తి సవతి కుమార్తెపై మళ్లీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదుతో అతడిపై మరో కేసు నమోదైంది. మరోవైపు మంజేరి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ఈ రెండు కేసులపై విచారణ జరిపింది. నవంబర్ 29న జడ్జి అష్రఫ్ ఏఎం తీర్పు ఇచ్చారు. సవతి కుమార్తెపై ఏళ్లుగా అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని దోషిగా నిర్ధారించారు. పోక్సో, జువెనైల్ జస్టిస్ చట్టాలతోపాటు ఐపీసీలోని పలు సెక్షన్ల ప్రకారం రెండు కేసుల్లో మొత్తం 141 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు. కాగా, అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు కావాలని కోర్టు పేర్కొంది. దీంతో ఆ వ్యక్తి గరిష్ఠంగా 40 ఏళ్లు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అలాగే దోషికి రూ.7.85 లక్షల జరిమానా కూడా కోర్టు విధించింది. బాధితురాలికి ఈ నష్టపరిహారం అందించాలని ఆదేశించింది.

# బంగ్లాదేశ్ హిందువులపై దాడులు..

# కోల్‌కతా ఆసుపత్రి సంచలన నిర్ణయం



కోల్‌కతా: బంగ్లాదేశ్‌లో హిందూ వ్యతిరేక దాడులు, హింసాకాండకు వ్యతిరేకంగా కోల్‌కతాలోని జేఎన్ రాయ్ ఆసుపత్రి సంచలన నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశీ పేషెంట్లకు నిరవధికంగా వైద్య చికిత్సలు నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. బంగ్లాదేశీయులు భారత పతాకాన్ని అవమానించడంపై నిరసన తెలిపింది. కోల్‌కతాలోని మానిక్‌తలా ప్రాంతంలోని జేఎన్ రాయ్ ఆసుప్రతి ఉంది. ఇండియాకు జరుగుతున్న అవమానానికి నిరసనగా తాము బంగ్లాదేశీయులకు వైద్యచికిత్స అందించరాదనే నిర్ణయం తీసుకున్నట్టు ఆసుపత్రి అధికారి సుభ్రాన్షు భక్త్ తెలిపారు. "ఈరోజు నుంచి బంగ్లాదేశ్ పేషెంట్లను ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై అకృత్యాల, త్రివర్ణపతాకాన్ని అగౌరవరపచినందుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. ఇతర ఆసుపత్రులు కూడా తమలాగే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**చిట్టగాంగ్‌లో దాడులు**

బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్‌లో హిందూ ఆలయాలపై కొద్దికాలంగా వరుస దాడులు జరుగుతుండటంతో ఇరురుపొరుగు దేశాలైన బంగ్లా-భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. శుక్రవారంనాడు కొందరు దుండగులు మూడు ఆలయాలపై దాడులకు పాల్పడ్డారు. హరీష్ చంద్ర మున్సిఫ్ లేన్ ఏరియాలో సనాతనేశ్వరి మాత్రి ఆలయం, షోని ఆలయం, సనాతనేశ్వరి కాలిబరి టెంపుల్‌పై దుండగులు ఇటుకలు విసురుతూ, హిందూ-ఇస్కాన్ వ్యతిరేక నినాదాలు చేశారు. దాడి ఘటనను కొత్వాలి పోలీస్ స్టేషన్ చీఫ్ అబ్దుల్ కరీమ్ ధ్రువీకరించారు. నష్టం తక్కువే అయినా ఉద్రిక్తతలు మాత్రం చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తపన్ దాస్ మాట్లాడుతూ, జుమా ప్రార్థనల అనంతరం వందలాది మంది హిందూ-ఇస్కాన్ వ్యతిరేక నినాదులు చేశారని, పరిస్థితి విషమించడంతో ఆర్మీని పిలిపించడంతో పరిస్థితి సద్దుమణిగిందని చెప్పారు.

ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను రాజద్రోహం ఆరోపణలపై గత సోమవారం అరెస్టు చేయడంతో ఉద్రక్తతలు చోటుచేసుకున్నాయి. ఆయనకు బెయిలు నిరాకరించడంతో హిందూ కమ్యూనిటీకి చెందిన పలువురు ఢాకా, చిట్టగాంగ్ సహా పలు ప్రాంతాల్లో నిరసనలకు దిగారు. బంగ్లాలో ఉద్రిక్తతలు పెరగడంపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన తెలిపింది. మైనారిటీలతో సహా ప్రజలందరి రక్షణ బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వానిదేనని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లోక్‌సభలో ఒక ప్రకటన చేశారు. తీవ్రవాదం, హింసాకాండ ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనీ, భారత్ ఆందోళనను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియజేశామని తెలిపారు.

**కోల్‌కతాలో నిరసనలపై బంగ్లాదేశ్ ఆందోళన**

కాగా, కోల్‌కతాలోని తమ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వెలుపల నిరసనలు వ్యక్తం కావడంపై బంగ్లాదేశ్ ఆందోళన వ్యక్తం చేసింది. తమ దౌత్య కార్యాలయాలకు భద్రత కల్పించాలని భారత్‌కు విజ్ఞప్తి చేసింది.

## ఐదో తేదీన మహా కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారం..!



మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం డిసెంబర్ ఐదో తేదీన కొలువు దీరనున్నది. కొత్త ముఖ్యమంత్రి ఎవరన్న విషయం వెల్లడించకున్నా.. ముంబైలోని ఐకానిక్ అజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర కొత్త సీఎంతో కూడిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది. ఈ సంగతి బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే శనివారం ప్రకటించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలో బీజేపీ 132, ఏక్ నాథ్ షిండే సారధ్యంలోని శివసేన 57, అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా యుతి కూటమి 230 స్థానాలు గెలుచుకున్నది. బీజేపీ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లకు పరిమితం కాగా, ఉద్ధవ్ ఠాక్రే సారధ్యంలోని శివసేన 20, శరద్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 10 సీట్లకు పరిమితం అయ్యాయి. విపక్ష మహా వికాస్ అఘాదీ కూటమి కేవలం 46 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యాయి. తదుపరి కొత్త ప్రభుత్వం ఏర్పాటు విషయమై ఢిల్లీలో బీజేపీ కేంద్ర నాయకత్వంతోనూ, తర్వాత ముంబైలోనూ మహాయుతి మిత్రపక్షాల నేతలు చర్చించారు..

కొన్ని రోజుల కిందట కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో మహాయుతి నేతలు భేటీ అయ్యారు. మరుసటి రోజు సీఎం అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోవడానికి దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సమావేశం కావాల్సి ఉండగా... షిండే హఠాత్తుగా తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. దీంతో సమావేశం రద్దైంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి ఆరు రోజులు కావొస్తున్నప్పటికీ బీజేపీ ఎమ్మెల్యేల సమావేశాన్ని నిర్వహించి... పార్టీ శాసనసభాపక్ష నేతను ఎన్నుకోలేదు. అయితే కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం డిసెంబర్ 5న ఆజాద్ మైదాన్‌లో నిర్వహించే అవకాశం ఉందని బీజేపీ, శివసేనకు చెందిన నేతలు చెప్పినట్లు 'ది హిందూ' పత్రిక వెల్లడించింది. "బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ శాసనసభాపక్ష నేత, సీఎం అంశానికి సంబంధించి ఇద్దరు కేంద్ర పరిశీలకులను నియమిస్తుంది. ఈ పరిశీలకులు ముంబైకి వచ్చి ఎమ్మెల్యేలతో సమావేశమవుతారు. శాసనసభాపక్ష నాయకుడిని ఎన్నుకున్న తర్వాత మేం గవర్నర్‌ను కలుస్తాం" అని బీజేపీకి చెందిన సీనియర్ నేత ఒకరు చెప్పారు.

## మీ అనుమానాలు నివృత్తి చేస్తాం




**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ శాతంపై కాంగ్రెస్ అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆ పార్టీ ప్రతినిధి బృందాన్ని డిసెంబర్ 3న తమను కలవాలని ఎన్నికల కమిషన్ ఆహ్వానించింది. ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయని ఈసీ పేర్కొంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈవీఎంల ప్రక్రియపై కూడా కాంగ్రెస్ సందేహాలను వ్యక్తం చేసింది. "ప్రతిదశలోనూ పారదర్శకంగానే ఎన్నికలు జరిగాయి. చట్టపరమైన ఆందోళనలను మేము పరిశీలిస్తాం. కాంగ్రెస్ ప్రతినిధుల అనుమానాలను వినడంతో పాటు రాతపూర్వకంగా సమాధానం ఇస్తాం" అని ఈసీ తెలిపింది. మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు లేఖ రాసింది. ఈ నేపథ్యంలో ఈసీ తాజా ఆహ్వానం పంపింది. నేరుగా తమను కలవాలని, అనుమానాలను నివృత్తి చేస్తామని తెలిపింది.

**హర్యానా ఎన్నికల్లోనూ అవకతవకలు: కేసీ వేణుగోపాల్**

హర్యానా అసెంబ్లీ ఫలితాలను ఎన్నికల్లో జరిగిన అవకతవకలు ప్రభావితం చేసినట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మీడియా సమావేశంలో ఆరోపించారు. అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చినట్టు సీడబ్ల్యూసీ గుర్తించిందన్నారు. మహారాష్ట్ర ఫలితాలు కూడా దిగ్భ్రాంతికి గురిచేశాయనే అభిప్రాయం సీడబ్ల్యూసీలో వ్యక్తమయిందని, చాలా స్పష్టంగా అవకతవకలు జరిగినట్టు అవగతమవుతోందని అన్నారు. అధికారికంగా పోలింగ్ సమయం పూర్తయిన తర్వాత ఓటింగ్ శాతం 7.83 శాతం ఎలా పెరిగిందో తాము తెలుసుకోవాలని అనుకుంటున్నట్టు మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటేల్ ఈసీకి లేఖ సైతం రాశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్‌సీపీ ఎస్పీ, శివసేన యూబీటీతో కూడిన 'మహా వికాస్ అఘాడి' కేవలం 46 సీట్లు గెలుచుకోగా, 'మహాయుతి' కూటమిలోని బీజేపీ 132, ఏక్‌నాథ్ షిండే శివసేన 57, అజిత్ పవార్ ఎన్‌సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి.

## పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి : సుప్రీంకోర్టు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. కేంద్ర సంస్థల అధికారులు రాష్ట్ర పోలీసులచే దర్యాప్తు చేయబడిన, దర్యాప్తు చేస్తున్న కేసుల్లో పోటీ అంశాల మధ్య సమతున్యతను పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈడీ అధికారి అంకిత్ తివారీ లంచం కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సమాఖ్య నిర్మాణంలో, ప్రతి భాగం ప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలని చెప్పింది. ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుందని కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితిలో రాష్ట్రానికి ప్రత్యేక అరెస్టు అధికారం ఉందని చెబితే, అది సమాఖ్య నిర్మాణానికి ప్రమాదకరమని.. అయితే తమ పరిధిలోని కేసును దర్యాప్తు చేసే అధికారాన్ని రాష్ట్ర పోలీసులకు లేకుండా చేయడం సరికాదని కూడా ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తామని చెప్పింది. విచారణలో నిందితుడు తన పక్షాన్ని ప్రదర్శించలేనప్పటికీ, న్యాయమైన దర్యాప్తునకు ఆయనకు హక్కు ఉందని పేర్కొంది. కేసు విచారణను జనవరిలో విచారించనున్నట్లు తెలిపింది. లంచం ఆరోపణలపై అంకిత్ తివారీకి సుప్రీం మార్చి 20న మధ్యంతర బెయిల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. అంకిత్ తివారీ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అంకిత్ తివారీని తమిళనాడు విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ డైరెక్టరేట్ లంచం ఆరోపణలపై అరెస్టు చేసింది. మధురైలోని ఈడీ సబ్ జోనల్ కార్యాలయంలో విధుల్లో ఉన్న అంకిత్ తివారీ 2023 డిసెంబర్ 1న తమిళనాడుకు చెందిన ప్రభుత్వ అధికారి నుంచి రూ.20లక్షలు లంచం తీసుకుంటుండగా అరెస్టు చేసినట్లు డీవీఏసీ పేర్కొంది. ఆ తర్వాత ఈడీ తమిళనాడు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. రాష్ట్ర విజిలెన్స్ అధికారులు మధురైలోని జోనల్ కార్యాలయంలోకి చొరబడి కేసు రికార్డులను దొంగిలించారని ఆరోపించారు. విచారణ సందర్భంగా తమిళనాడు తరపు న్యాయవాది వాదిస్తూ లంచం తీసుకుంటుండగా తివారీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని, కేసు దర్యాప్తు దాదాపు పూర్తయిందని వాదనలు వినిపించారు. ఈడీ పిటిషన్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకున్నందున పోలీసులు ఇంకా ఛార్జిషీట్ దాఖలు చేయలేదన్నారు.

## ఇక.. సబర్బన్ రైళ్లకు ఏసీ బోగీలు




**చెన్నై:** చెన్నై బీచ్-తాంబరం మధ్య ఏసీ బోగీలతో సబర్బన్ రైళ్ల సేవలు డిసెంబరు నుంచి అందుబాటులోకి రానున్నాయి. రాజధాని నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఎంటీసీ సంస్థ సిటీ బస్సులు నడుపుతోంది. అయినప్పటికీ, ప్రయాణికుల రద్దీ తగ్గలేదు. మరోవైపు దక్షిణ రైల్వే చెన్నై బీచ్, సెంట్రల్ రైల్వేస్టేషన్, ఎగ్మూర్ నుంచి నగరం,శివారు ప్రాంతాలకు నడుపుతున్న సబర్బన్ రైళ్లు కూడా నిండిపోతున్నాయి. ఈనేపథ్యంలో, సబర్బన్ రైళ్లలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఏసీ బోగీలు ఏర్పాటుచేయాలని దక్షిణ రైల్వేకు వినతులు వెళ్లాయి. ఈవిషయమై స్పందించిన దక్షిణ రైల్వే, తొలివిడతగా చెన్నై బీచ్-తాంబరం(%జష్ట్రవఅఝఱ దీఝఎష్ట్ర-ఝఎఝతీఝఎ%) మధ్య ఏసీ బోగీతో కూడిన సబర్బన్ రైళ్లు నడపాలని నిర్ణయించింది. తాజాగా, 10కి.మీకు రూ.29 ఛార్జీ నిర్ణయించగా, డిసెంబరునుంచి ఈ బోగీలు అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### పాదయాత్రలో అరవింద్ కేజ్రీవాల్‌పై దాడికి ప్రయత్నం..!

## పోలీసుల అదుపులో నిందితుడు..!



ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం ఢిల్లీలోని గ్రేటర్ కైలాష్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి ఆయనపై దాడికి యత్నించగా.. ఆయన తృటిలో తప్పించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో కేజ్రీవాల్‌పై బాటిల్‌లోని లిక్విడ్‌ను పోసేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించారు. దాంతో అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి అడ్డుకున్నారు. పాదయాత్రలో అరవింద్ కేజ్రీవాల్ మద్దతుదారుల మధ్య నడుచుకుంటూ వస్తున్నారు. ఒక్కసారిగా గుంపులో నుంచి వచ్చిన వ్యక్తి బాటిల్‌ను తీసి.. అందులో ఉన్న ఉన్న ద్రవాన్ని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రిపై పోసేందుకు ప్రయత్నించాడు. కేజ్రీవాల్‌తో పాటు అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వేగంగా స్పందించి ఆ వ్యక్తిని అడ్డుకున్నారు. అయితే, సీసాలో కేవలం నీరు మాత్రమే ఉందని.. ప్రమాదకరమైన లిక్విడ్స్ ఏమీ లేవని తెలుస్తున్నది. సదరు వ్యక్తిని అశోక్ ఝాగా గుర్తించారు. అలా చేయడానికి గల కారణాలు తెలియరాలేదు. అయితే, గతంలోనూ కేజ్రీవాల్‌పై ఇదే తరహాలోనూ ఇంక్ పోసిన సందర్భాలు ఉన్నాయి. కేజ్రీవాల్‌పై లిక్విడ్ పోసిన వ్యక్తిని కేజ్రీవాల్ మద్దతుదారులు పట్టుకొని చితకబాదారు. ఆ తర్వాత పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడి వెనుక బీజేపీ హస్తం ఉందని ఆప్ నేత సౌరభ్ భరద్వాస్ ఆరోపించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు కుప్పకూలాయని.. కేంద్ర ప్రభుత్వం, హోంశాఖ మంత్రి ఏం చేయడం లేదంటూ విమర్శించారు.

## రైల్వేస్టేషన్ వద్ద భారీ అగ్నిప్రమాదం: వందలాది వాహనాలు దగ్ధం



**వారణాసి, నవంబర్ 30:** ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలోని కాంటోన్మెంట్ రైల్వేస్టేషన్ వద్ద వాహనాల పార్కింగ్ ప్రదేశంలో శనివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దాదాపు 200 ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి.. అగ్నిమాపక సిబ్బందితోపాటు రైల్వే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో గవర్నమెంట్ రైల్వే పోలీస్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌తోపాటు స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని.. దాదాపు రెండు గంటల పాటు శ్రమించి.. మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం కానీ.. ఎవరికి ఎటువంటి గాయాలు కానీ కాలేదని తెలిపారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. ఈ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో అధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఇక ఈ ప్రమాదంలో సైకిళ్లు సైతం కాలిపోయాయని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో దగ్ధమైన వాహనాలు అధిక శాతం రైల్వే ఉద్యోగులవేనని చెప్పారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీస్ అధికారి కున్వర్ బహదూర్ సింగ్ వెల్లడించారు.

# గాయత్రి విద్యార్థుల క్రీడా ప్రతిభ

**సెస్టో బాల్ జాతీయ స్థాయి పోటీలకు 6 గురు విద్యార్థుల ఎంపిక**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రశంస పత్రాలు.**

**విద్యార్థులను అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్. అల్లెంకి శ్రీనివాస్.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి : తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20 న జగిత్యాలలో నిర్వహించిన స్టేట్ టీమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థినులు అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్ లు, 8 వతరగతి కి చెందిన అచ్చ లాస్య ప్రియ, భూక్యా నందిని లు అద్భుత ప్రతిభ చూపి, డిసెంబర్ 6, 7, 8 వ తేదీల్లో పంజాబ్ లోని సునామ్ లో జరిగే జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను శనివారం రోజు పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం చదువు పైనే దృష్టి పెట్టకుండా శారీరక, మానసిక వికాసంలో ముఖ్య పాత్ర పోషించే క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు, క్రీడల్లో విద్యార్థులు మరింత ప్రతిభ మార్చాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు, ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న, పాఠశాల యజమాన్యాన్ని ప్రశంసించారు.జిల్లాకు గొప్ప పేరు తెస్తూ పెద్దపల్లి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయి లో పెంచేలా కృషి చేస్తున్న గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులను, యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం....





గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ చూపి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరుతున్న అన్నారు, విజేతలైన విద్యార్థులను, పిఇటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎలాంటి విచారణకైనా రెడీ.. ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నా

హైదరాబాద్ : తన హయాంలో గురుకులాల్లో తప్పు చేశానని తేలితే జైలుకు వెళ్ళడానికి సిద్ధం.. ఉరికంభం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందన్న కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆకునూరి మురళీ విద్యా కమీషన్ చైర్మన్ కాకముందు ఒకలా ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారు. ఆకునూరి మురళీ ఫుడ్ పాయిజన్‌పై ఎందుకు మాట్లాడటం లేదు. సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారు. రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. గురుకుల విద్యార్థులు రోడ్ ఎక్కుతున్నారు. ఒకే జిల్లాలో మూడు సార్లు గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారు. 28 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. గురుకులాల్లో పని చేస్తున్న టీచర్లకు ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదు. కేటీఆర్ గురుకుల బాటకు పిలుపునిచ్చారు. గురుకులాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి రిపోర్ట్ ఇస్తాము. గురుకుల బాట పిలుపుతో కాంగ్రెస్ పార్టీకి భయం పుట్టింది. సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖపై అవగాహన లేదు. మతిస్థిమితం లేని మంత్రులతో నాపై రేవంత్ రెడ్డి మాట్లాడిస్తున్నారు. కొండా సురేఖను తెలంగాణ సమాజం తిరస్కరించింది. కొండా సురేఖకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదని ఆర్ఎస్పీ చెప్పారు. నేను ప్రభుత్వ




హాస్టల్స్‌లో చదువుకుని ఐపీఎస్ అయ్యాను. దేశ రక్షణ కోసం పనిచేశాను. ఏడు సంవత్సరాల సర్వీసును వదిలి రాజకీయాల్లోకి వచ్చాను. పోలీస్ యూనిఫార్మ్ పక్కన పెట్టి గురుకులాల సెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు పనిచేశాను. గురుకులాలపై రేవంత్ రెడ్డికి, మంత్రులకు శ్రద్ధ లేదు. మంత్రి సీతక్క తన మూలాలు మర్చిపోయి మాట్లాడుతున్నారు. కొండా సురేఖ మత్తులో ఉండి మాట్లాడుతున్నారు. గురుకులాలపై రేవంత్ రెడ్డి కుట్ర చేశారు. ఆరు నెలల నుండి విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు లేవు. ఫుడ్ పాయిజన్ గురించి కనీస అవగాహన మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు లేదు. మీకు చేతకాకపోతే విద్యా శాఖను బీఆర్ఎస్ పార్టీకి అప్పగించండి. నేను తొమ్మిది సంవత్సరాలు గురుకులాల కార్యదర్శిగా ఉన్నా. నా రికార్డ్ సంక్షేమ భవన్‌లో భద్రంగా ఉన్నాయి. అధికారం మీ చేతుల్లో ఉంది. ఏసీబీ మీ చేతుల్లోనే ఉంది. ఎలాంటి విచారణకు అయినా సిద్ధమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు.

# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర: హరీశ్‌రావు

**రైతుబంధును శాశ్వతంగా బంద్ చేసే కుట్ర జరుగుతోంది**

**రైతుబంధు కంటే రూ. 500 బోనసే మేలని మంత్రి చెబుతున్నారని హరీశ్ మండిపాటు**

**రైతుబంధును ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించిందని వ్యాఖ్య**

**రైతుబంధు అమలుపై రేవంత్ క్లారిటీ ఇవ్వాలని డిమాండ్**

**హైదరాబాద్:** రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రైతుబంధు కంటే రూ. 500 బోనసే మేలని రైతులు చెబుతున్నారంటూ వ్యవసాయశాఖ మంత్రి చెప్పడం దారుణమని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించే రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి కూడా ప్రశంసించిందని గుర్తు చేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతుబంధును బంద్ చేస్తారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందే హెచ్చరించారని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ చెప్పినట్టుగానే రేవంత్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. రైతుబంధును తొలగించే కుట్రను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ లో నిర్వహించే కార్యక్రమంలో రైతుబంధు అమలుపై రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న వానాకాలం రైతుబంధుతో పాటు... యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని అన్నారు. సాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.



కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రైతుల బతుకులు మార్చేందుకు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని నిలిపివేసే కుట్రను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో రైతు బంధు అమలుపై స్పష్టత ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వానకాలం రైతుబంధుతో పాటు, యాసంగికి పంట పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## షార్ట్ బ్రేక్...

-మొదటిపేజీ తరువాయి



ఇదే విషయాన్ని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. కొన్నిరోజుల పాటు రాజకీయాల నుంచి బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నానని.. దీని కారణంగా ప్రత్యర్థులు మిస్ అవ్వరు కదా అంటూ పోస్టు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నేటి వరకు కొద్ది రోజులు మినహా పూర్తి స్థాయిలో రాజకీయాల్లోనే ఉన్నారు కేసీఆర్. అందుకే కొన్ని రోజుల పాటు పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఫ్యామిలీతో స్పెండ్ చేయాలని చూస్తున్నారు. చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దీక్షా దివస్ విజయవంతం కావడంతో శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా పార్టీ శ్రేణులు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేశాయని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇకపై రెగ్యులర్‌గా ఉంటాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన చేదు ఫలితాల కారణంగా బీఆర్ఎస్ కేడర్ చాలా వరకు డీలా పడింది. అందుకే పార్టీ ఎలాంటి పిలుపునిచ్చినా మెయిన్ స్ట్రీమ్ లీడర్లు తప్ప గ్రామస్థాయి కేడర్ కదలింది లేదు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని వివిధ జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను పెట్టి ప్రతి గ్రామ కార్యకర్త పాల్గొనేలా ప్లాన్ చేశారు.ఇదే ఊపు త్వరలో జరిగే లోకల్ బాడీ ఎన్నికల్లో చూపించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అప్పటి వరకు కేడర్‌లో మరింత జోష్ నింపేందుకు మరిన్ని కార్యక్రమాలకు పిలుపునివ్వబోతున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. అందుకే గ్యాప్‌లోనే విశ్రాంతి తీసుకోవాలని కేటీఆర్ భావించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కవిత కూడా యాక్టివ్ అయ్యారు. ఓవైపు హరీష్‌రావు ప్రజల్లోనే ఉంటున్నారు. కొన్ని రోజులు ఇద్దరూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని భావిస్తున్నారు.విశ్రాంతి తీసుకొని మరింత ఉత్సాహంగా పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు రావాలని భావిస్తున్నారు కేటీఆర్. శ్రేణులు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు. విశ్రాంతి సమయంలో ప్రత్యర్థుల విమర్శలకు తాము సమాధానం ఇస్తామంటూ ట్విట్టర్‌లో ఆయన పోస్టుకు కామెంట్స్ పెడుతున్నారు. అయితే రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ అందుబాటులో ఉంటారని తెలుస్తోంది. శుక్రవారం జరిగిన దీక్షా దివస్‌లో మాట్లాడిన కేటీఆర్... కాంగ్రెస్ ఏడాది పాలనలోనే తెలంగాణలో పూడ్చలేని నష్టం వాటిల్లిందన్నారు. గుజరాత్ గులాములు, ఢిల్లీ కీలుబొమ్మలతో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. అవసరమైతే ప్రజల కోసం మరోసారి దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవతం చేసిన వారందరికీ ఆయన అభినందలు తెలియజేశారు.

## బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలి

-మొదటిపేజీ తరువాయి




పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయాల్సిన ఆవసరం ఉందన్నారు. మనం చేసిన పనులను మనం చెప్పుకోకపోతే వెనుకబడిపోతామని పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచన చేశారు.

**పార్టీ శ్రేణులకు పిలుపు..**

బీఆర్ఎస్, బీజేపీలు మనపై చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ పిలుపు నిచ్చారు. 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదని తెలిపారు. అలాగే 10 ఏళ్లలో చేయ లేని పనులు 10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిందని గుర్తు చేశారు. బీజేపీ మత తత్వ ప్రచారంతో లబ్ది పొందుతుందని ఆరోపించారు.

**రాహుల్‌ని ప్రధాని చేయాలి..**

అయితే బీజేపీ మతతత్వ ప్రచారాన్ని మోడీ అబద్ధాలను సైతం తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత మనపై ఉందని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిగా చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దేశాన్ని ఒక్కతాటిపైకి తెచ్చి అభివృద్ధి చేసే లక్ష్యంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**సర్వే ఎంత అవసరమో..**

కులగణన సర్వే ఎంత అవసరమో ఆయన వివరించారన్నారు. అదే ప్రస్తుతం తెలంగాణలో అమలు జరుగుతుందని వివరించారు. రాహుల్ గాంధీ స్వాతిముత్యం అంత మంచి వాడని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. ఆయన అన్ని రకాల మంచి పనులు చేస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్‌లో వారం రోజుల పాటు ఆదివాసీ క్యాంపు నిర్వహించనున్నామని ఆయన స్పష్టం చేశారు.

## బీభత్సం సృష్టిస్తున్న ఫెంచల్

-మొదటిపేజీ తరువాయి

ఏడు విమానాలతో పాటు తిరుపతి నుంచి హైదరాబాద్ విమానాలను రద్దు చేశారు. ఇక చెన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలను రద్దు చేస్తూ ఎయిర్ లైన్స్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ముంబయి, ఢిల్లీ నుంచి చెన్నైకి బయలుదేరాల్సిన విమానాలను దారి మళ్లించారు. చెన్నై-విశాఖపట్నం-చెన్నై, తిరుపతి-విశాఖపట్నం, తిరుపతి మధ్య సర్వీసులు నిలిచిపోయాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాయి. సర్వీసుల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంచల్ తుఫాను కారణంగా తమిళనాడులోని ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు ఇవాళ సెలవు ప్రకటించారు. ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు.అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు.నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. .తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న డీసీసీబీ డైరెక్టర్

**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** శనివారం కార్తీక మాసం ముగింపు శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కురుమూర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా దర్శించుకుని పదకొండు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్ కుమార్, ఈవో మోహన్ రెడ్డి ,గంప వెంకటేష్ గుప్తాను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకొని సన్మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, శ్రీనివాసరెడ్డి, రాజేందర్ గౌడ్ ఉన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అంతరింతుర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు, శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భజన స్వాములకు బిక్ష పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరమేష్, ఆంజనేయులు యాదవ్, రాజు, రవీందర్, రామచంద్రయ్య, మల్లేష్, తిరుపతి, నరసింహ, శ్రీశైలం, విజయ్, శ్రీశైలం, మహేష్ నారాయణ, కుమార్, ఆనంద్, కృష్ణ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ధర్నా చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలైన పేద ప్రజలు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్టే హక్కుల మేరకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు ప్రధానమైన అంశాలు కాబట్టి ఈ ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు విద్యకి కేటాయించాలి, 25 శాతం నిధులు వైద్యానికి కేటాయించారు, 25 శాతం నిధులు ఉపాధికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రీలే నిరహార దీక్షలు రాస్తా రోకోలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ వంకేశ్వరం రమేష్, ఆమనగల్లు మండల నాయకులు బలరాం, తలకొండపల్లి మండల నాయకులు జగన్, మాడుగుల మండల నాయకులు హరి, ప్రవీణ్, యాదగిరి, మహేష్, గోపాల్ నాయక్, పరమేశ్వర్, శ్రీశైలం, శివ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేపక్ తక్రా పోటీల్లో ప్రతిభ పొందిన విద్యార్థి

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలల్లో చదువుతున్న ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి అక్టోబర్ 30 కరీంనగర్ జిల్లాల్లో ఎస్. జి .ఎఫ్. ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర. సెపక్ తక్ర పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి డిసెంబర్ 1, 2 వ తేదీలలో కామారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి సేపక్ తాక్రా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ పాల్గొని విద్యార్థి ని అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్. మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని క్రీడలను ప్రోత్సహించడంలో ఐ,పీ,ఎస్ పాఠశాల ముందుబాటు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇక్బాల్, శివ, సతీష్. లు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ రూరల్:** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10. వ తరగతుల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి శనివారం రోజు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు క్రీడలను ప్రారంభించారు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడారంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు అలాగే ఒలంపిక్స్ లో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు సుల్తానాబాద్ మండల మండలం క్రీడలకు పుట్టినిల్లు అని గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని తమకి ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు క్రీడలను తాను ఎప్పుడూ అండగా ఉంటూ ఉంటానని వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, గుజ్జ విజయ్ రావు, శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం, మరియు ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి.**

**సభా వేదిక పై సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలి.**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**





**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్- 30:** పెద్దపల్లి జిల్లా కేంద్రానికి జిల్లా కేంద్ర%శీ%లో డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు.

అనంతరం సీఎం వేదిక పైకి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేస్తారని, రాష్ట్ర గేయం వస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, మంత్రుల సందేశం ఉంటుందని, తర్వాత ఎంపిక చేసిన 10 మంది అభ్యర్థులకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ, స్కిల్ యూనివర్సిటీ తో7 ఏజెన్సీల ఎంఓయూ , డీ.ఈ.ఈ.టి లాంచ్, సీఎం కప్ ఆవిష్కరణ ఉంటాయని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. సభ వేదిక పై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చిలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. యాంకర్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని , సభా వేదిక పై ఏం మాట్లాడాలో వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.సభ ప్రాంగణం వద్ద అవసరమైన భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో రుణమాఫీ ,బోనస్ వచ్చిన రైతులు, మహిళ సంఘాల సభ్యులు సీఎం సభకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, వీరికి భోజనం బస్సు వద్దనే అందించాలని కలెక్టర్ తెలిపారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ఆలస్యం చేయవద్దు



**మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ డి.వేణు**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి నవంబర్ -30:-**కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లి అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## పెంచికల్పేట్లో పౌరహక్కుల దినోత్సవం



**అగ్నిధార న్యూస్ కమాన్పూర్ :** కమాన్పూర్ మండలంలోని పెంచికల్పేట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ తెగల జాతులపై గ్రామంలో అంటరానితనం, దేవాలయాల ప్రవేశం, రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందా, పబ్లిక్ కొలాయిల వద్ద అస్పృశ్యత కొనసాగుతుందా.. ఇలా ఈ అంశాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, ఆర స్రవంతి, కార్యదర్శి ములుమూరి తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రహీమ్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామీ, భూపెల్లి మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్దే మా లక్ష్యం

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా లోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున డి.ఎఫ్.ఓ కార్యాలయంలో జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవాసమితి అధ్యక్షు లు ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని వారిని ప్రభుత్వం గుర్తించి వారిని అభివృద్ధి బాటలో నడపాలని ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు వచ్చిన ప్రతి ఒక్కరికి అందేలా తోడ్పడుతామని ప్రతి మత్స్యకారుడు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి నీ ఏర్పాటు చేశామని ఈరోజు పెద్దపల్లి జిల్లాలోని జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ ను కలిసి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అడిగి తెలుసుకున్నారు పెద్దపల్లి జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు వచ్చిన మా దగ్గర రిజిస్ట్రేషన్ అయిన ప్రతి సంఘానికి తెలియజేస్తామని అన్నారు వారి వెంట ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉపాధ్యక్షులు కలవేన శ్రీనివాస్, ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కారుపాకల రమేష్, మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ %ఉ% కటికనపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రేండ్ల కోటయ్య, జిల్లా నాయకులు కలవేనా రవి, ముదిరాజ్ జిల్లా మహిళా నాయకురాలు పిట్టల స్వరూపరాణి, మండల నాయకులు కలవేనా శ్రీనివాసులు.తదితరులు పాల్గొన్నారు

## శ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రంలోని కళ్యాణ మండపంలో శనివారం గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిశు, ప్రాథమిక, ఉన్నత విభాగాలలో శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కమాన్పూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, జూలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుండారం ప్రాథమికొన్నత పాఠశాల, ఆఫీల్ కిడ్స్, స్పందన పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తాము కంఠస్థం చేసిన పద్యాలను పారాయణం చేశారు. మండలస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి విజయ్కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేయించారు. ఇందులో పాల్గొన్న ఆయా పాఠశాలల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గీతా పఠనం ద్వారా మానవ జీవన గమనంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సమితి సభ్యులు వేపూరి రాములు, కాస సత్యనారాయణ, బర్ల శంకర్, బాలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సుద్దాల గోదాముల వద్ద పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ఐ ఎండి జాహీద్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని సరైన పత్రాలు లేకుండా వాహనం నడపరాదని రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేస్తామని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదని ఆయన తెలిపారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పెద్దపల్లి ట్రాఫిక్ సిబ్బందిపాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తుల హక్కులను కాపాడాలి




**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :**ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం ను పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామగుండం శనివారం రోజు ర్యాలీ నిర్వహించారు %శ్రీ%. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి, డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్" అనగా ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారి హక్కులను కాపాడుతూ వారి ద్వారా వ్యాది ఇతరులకు సోకకుండా చూడాలి అన్నారు. వ్యాధి సోకిన వారు హెచ్. ఐ.వి. సోకే అవకాశం ఉన్న వారి హక్కులను కాపాడాలి అన్నారు, తద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ (హెచ్ ఐ వి/ఎయిడ్స్), స్కౌట్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులా? కాంగ్రెస్ కార్యకర్తలా?

### బారాస మీడియా కన్వర్ నందిమల్ల

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** :శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసులను పార్టీ కార్యకర్తల కాంగ్రెస్ సర్కారు వాడుకుంటుందని, ముఖ్యమంత్రి సమావేశానికి రైతులు ముఖం చాటేయడంతో పోలీస్ భద్రత నడుమ మహిళల తరలింపు చేస్తున్నారని శనివారం బారాస జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. రైతు పండగ సంబరాల పేరిట అమిస్తాపూర్ నందు నిర్వహిస్తున్న రైతు సదస్సుకు రైతులు రానేరాము అని ఖరాఖండిగా చేపడమే గాక గ్రామాలలో రైతు సదస్సు గురించి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేయడానికి వచ్చిన ప్రచార రథాలను ఎక్కడి అక్కడ అడ్డుకొని ప్రభుత్వంపై దుమ్ము ఎత్తి పోయడంతో దిక్కుతోచని ప్రభుత్వం పోలీస్ పహార నడుమ మహిళలను బలవంతంగా తరలించడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ఆరోపించారు.

అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను వాగ్దానాల మత్తులో ముంచి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి రైతులను,మహిళలను,నిరుద్యోగులనూ,వృద్ధులను,కార్మికులను, కౌలు రైతులను గాలికి వదిలేసి కేవలం కమిషన్లు వచ్చే




మూసీనది ప్రక్షాళన,ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట భూముల సేకరణ చేయడాన్ని నందిమల్ల.అశోక్ తీవ్రంగా ఖండించారు.

రైతుల రుణ మాఫీ ఎగ్గొట్టరైతు భీమా ఎగ్గొట్టిరైతు భరోసా ఎగ్గొట్టి కౌలు రైతుల రైతు భరోసా ఎగ్గొట్టి రైతు కూలీల రైతు భరోసా ఎగ్గొట్టిదాన్యంపై 500బోనస్ ఎగ్గొట్టి ధాన్యం కొనుగోలు ఎగ్గొట్టి ఏ మొఖం పెట్టుకొని రైతు సంబరాలు చేస్తున్నారు ప్రజలకు చెప్పాలని నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు. మహిళలు తమకు ఇస్తామన్న 2500 ఏ గ్గొట్టినందుకు

తౌలం బంగారం ఎగ్గొట్టినందుకు

గ్యాస్ సబ్సిడీ ఎగ్గొట్టినందుకు,కె.సి.ఆర్ కిట్టు ఎగ్గొట్టినందుకువిద్యార్థినులకు,స్కూటీలు,ల్యాప్ టాప్ లు యెగ్గొట్టినందుకు మహిళలు కూడా సభకు రావాడినికి సుముఖంగా లేకపోవడంతో మహిళా సంఘాల అధికారులకు, పోలీసులకు టార్గెట్ ఇచ్చి తరలించడం విడ్డూరంగా ఉంది అని నందిమల్ల.అశోక్ అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కాని పోలీస్ వ్యవస్థను శాంతి భద్రతలు కాపడానికి,సభలకు,సమావేశాలకు భద్రత కల్పించడానికి ఉపయోగించుకున్నారు కానీ ఈ విధంగా ముఖ్యమంత్రి సమావేశానికి ప్రజలను తరలించడానికి ఉపయోగించలేదని దీనిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని నందిమల్ల.అశోక్ కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని హితవు పలికారు.

ఖండించిన వారిలో సూర్యవంశపు.గిరి, చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# రైతుపండుగ సభ కాదు .. రైతులకు బెదిరింపుసభ

### ఏడాదిగా పాలమూరు మీద ధ్యాసలేని ముఖ్యమంత్రి

### మాజి మంత్రి నిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** :రైతుపండుగ పేరుతో కొడంగల్ లో భూములు ఇవ్వకుండా గిరిజన రైతులు ఎదురు తిరిగినందుకు రాష్ట్రంలోని రైతులను బెదిరించేందుకు ఈ సభ పెట్టినట్లుంది ఏడాదికాలంగా పాలమూరు మీద ధ్యాస లేని సీఎం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

మీరు ఇవ్వకున్నా నేను గుంజుకోవడం ఖాయం అని రేవంత్ బహిరంగంగా బెదిరించినట్లుందిపాలమూరు మీద ప్రేమ ఉంటే ఏడాది కాలాన్ని ఎందుకు హారతి కర్పూరంలా కరిగించావుఏడాదిగా రేవంత్ కు పాలమూరు మీద ధ్యాసనే లేదు .. రేవంత్ జరుపుతున్న సంబరాలు చూసి ప్రజలు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారు నిజంగానే నీకు చిత్తశుద్ధి ఉంటే నిమిష, నిమిషం కృష్ణానీళ్లను ఒడిసిపట్టి ఉండేవాడివిఅది లేకనే ఈ ఏడాది కృష్ణా నీళ్లను అవకాశం ఉన్నా వాడుకోలేక



సముద్రం పాలు చేశావు,పాలమూరు తపన, పాలమూరు ధ్యాస, పాలమూరు వేదన ఎక్కడా నీలో ప్రజలకు కనిపించలేదు రేవంత్ సీఎం అయ్యాక ఏడాది పాలనలో పాలమూరు జిల్లాలో తట్టెడు మట్టి ఎత్తింది లేదుపాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పాలన .. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు పచ్చబడింది

ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలమూరు మళ్లీ వెనకబడింది పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పడావుపెట్టి ఏడాది కావస్తుంది వట్టెం పంప్ హౌస్ మునిగితే ఇప్పటివరకు ఒక్క మంత్రి ఇటువైపు కన్నెత్తి చూడలేదునేను పాలమూరు బిడ్డను, నాకు బాధ్యత ఉంది అంటూ రేవంత్ హూంకరించడం హాస్యాస్పదంగా ఉందిరేవంత్ కు పాలమూరు బాధ తెల్వదు, సీఎంగా బాధ్యత కూడా లేదురైతుపండగ పేరుతో వందల కోట్లు దుర్వినియోగం చేశారుఆర్టీసీ బస్సులను మళ్లించి ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేశారుకార్తీకమాసం శ్రీశైలం వెళ్లే భక్తులు బస్సులు లేక బస్టాండ్లలో అవస్థలు పెట్టారు ఇప్పటికైనా రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ 10 శాతం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కోసం సరిగ్గా ఏడాది సమయం కష్టపడితే జిల్లాలో అదనంగా మరో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సభ సాక్షిగా రేవంత్ ఒప్పుకున్నాడుకాంగ్రెస్ కుట్రలను చేధించి కేసీఆర్ పాలమూరు ఎత్తిపోతల పనులను పూర్తి చేశారుమిగిలిపోయిన పనులను పూర్తి చేసి రిజర్వాయర్లను నీటితో నింపాలిపాలమూరు సభలో రేవంత్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనిందలా పాలమూరు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం సాగింది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశం




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** : టీజీపీఎస్సీ చైర్మన్‌గా విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశంనియమితులయ్యారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా బీసీకి కాంగ్రెస్ సర్కార్ అవకాశాన్ని ఇచ్చింది. తెలంగాణ మొదటి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గంట చక్రపాణి నియమితులవగా... ఆ తర్వాత జనార్ధన్ రెడ్డి నియామకం జరిగింది.అయితే వివిధ ఆరోపణల నేపథ్యంలో జనార్ధన్ రెడ్డి స్థానంలో మహేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. ఇప్పుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన బుర్ర వెంకటేశం ముఖ్యమంత్రి నియమించారు. నాలుగు సంవత్సరాల పాటు బుర్ర వెంకటేశం.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవీలో ఉండనున్నారు. డిసెంబర్ 3తో మహేందర్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. ఆ స్థానంలో బుర్ర వెంకటేశంను నియామిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.కాగా.. ఈనెల 20న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదలైంది. అదే సాయంత్రం 5 గంటలకు వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో టీజీపీఎస్సీ చైర్మన్ పదవి కోసం దాదాపు 45 అప్లికేషన్లు వచ్చాయి. అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా టీజీపీఎస్సీ చైర్మన్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే చివరకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఉన్న బుర్ర వెంకటేశంను టీజీపీఎస్సీ చైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఎంపిక చేశారు. అనంతరం చైర్మన్ నియామకానికి సంబంధించిన ఫైలును గర్నవర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపించారు. ఈ క్రమంలో నియామకానికి సంబంధించిన ఫైల్‌పై గవర్నర్ ఆమోదముద్ర వేశారు. దీంతో టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశం పేరును కాంగ్రెస్ సర్కార్ అధికారికంగా ప్రకటించింది.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం నియమితులైన నేపథ్యంలో ఇంతకుముందున్న పదవులకు ఆయన రాజీనామా చేయనున్నారు. అందులో భాగంగా ఇప్పటికే వీఆర్ఎస్‌కు వెంకటేశం దరఖాస్తు చేసుకోగా అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. డిసెంబర్ 3న ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న మహేందర్ రెడ్డి పదవీకాలం ముగియడంతో టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశంను సర్కార్ నియమించింది. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.. టీజీపీఎస్సీ చైర్మన్‌గా విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం నియమితులయ్యారు. టీజీపీఎస్సీ చైర్మన్‌గా బీసీకి కాంగ్రెస్ సర్కార్ అవకాశాన్ని ఇచ్చింది. తెలంగాణ మొదటి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గంట చక్రపాణి నియమితులవగా... ఆ తర్వాత జనార్ధన్ రెడ్డి నియామకం జరిగింది.అయితే వివిధ ఆరోపణల నేపథ్యంలో జనార్ధన్ రెడ్డి స్థానంలో మహేందర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. ఇప్పుడు బీసీ సామాజిక వర్గానికి చెందిన బుర్ర వెంకటేశం ముఖ్యమంత్రి నియమించారు. నాలుగు సంవత్సరాల పాటు బుర్ర వెంకటేశం.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవీలో ఉండనున్నారు. డిసెంబర్ 3తో మహేందర్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. ఆ స్థానంలో బుర్ర వెంకటేశంను నియామిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.కాగా.. ఈనెల 20న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదలైంది. అదే సాయంత్రం 5 గంటలకు వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో టీజీపీఎస్సీ చైర్మన్ పదవి కోసం దాదాపు 45 అప్లికేషన్లు వచ్చాయి. అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా టీజీపీఎస్సీ చైర్మన్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే చివరకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఉన్న బుర్ర వెంకటేశంను టీజీపీఎస్సీ చైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఎంపిక చేశారు. అనంతరం చైర్మన్ నియామకానికి సంబంధించిన ఫైలును గర్నవర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపించారు. ఈ క్రమంలో నియామకానికి సంబంధించిన ఫైల్‌పై గవర్నర్ ఆమోదముద్ర వేశారు. దీంతో టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశం పేరును కాంగ్రెస్ సర్కార్ అధికారికంగా ప్రకటించింది.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం నియమితులైన నేపథ్యంలో ఇంతకుముందున్న పదవులకు ఆయన రాజీనామా చేయనున్నారు. అందులో భాగంగా ఇప్పటికే వీఆర్ఎస్‌కు వెంకటేశం దరఖాస్తు చేసుకోగా అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. డిసెంబర్ 3న ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న మహేందర్ రెడ్డి పదవీకాలం ముగియడంతో టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశంను సర్కార్ నియమించింది. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్ర వెంకటేశం పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు..

# వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి.

### స్టేషన్‌కు వచ్చిన బాదితులకు భరోసా ఇవ్వాలి.

### నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి

### : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,

### నూతన కానిస్టేబుల్ లకు సిపి దిశానిర్దేశం

### నూతన సివిల్ కానిస్టేబుల్ లకు నియామక ఉత్తర్వులు అందజేత



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు.రామగుండము పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ%ొ%. రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని శనివారం కమీషనరేట్ కు రావడం జరిగిందని ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్ధత తో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను తొలి విడతలో ఇవ్వాలి




### కార్యదర్శి బొబ్బిలి నిక్సాన్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను తొలి దశలోనే భవన నిర్మాణ, బీడీ కార్మికులకు ఇవ్వాలని శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి బొబ్బిలి నిక్సాన్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు తొలి విడతలో వికలాంగులు వ్యవసాయ కూలీలు సాగుభూమి లేనివారు పారిశుద్ధ కార్మికులకు మాత్రమే తొలివిడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామ నీ అధికారులకు చెప్పడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో జీవిస్తూ ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు గడుస్తున్నా బిల్డింగ్ కార్మికులకు బీడీ కార్మికులకు ప్రభుత్వము తొలివిడతలోనే ఇండ్లు మంజూరు చేయాలని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ కోరారు శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశం అధ్యక్షులు గంధం మదన్ అధ్యక్షతన జరిగింది కార్మికులందరికీ సొంత స్థలాలు లేని వారికి సలాం కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు అద్దాల మేడలు కట్టిన వారు నివసిస్తూ ఉండేది మట్టి మిద్దెలోనే అన్నారు బీడీ కార్మికులు తమ జీవనం కోసం ప్రతినిత్యము బీడీలు తయారు చేస్తూ అనారోగ్యానికి గురవుతున్న వారు చాలామంది ఉన్నారని ప్రభుత్వం నీరు పేదలైన వారికి మొదటి తొలి ప్రాధాన్యత ఇచ్చి ఇద్దరమ్మా ఇండ్లు నిర్మించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి నందిమల్ల రాములు బాలస్వామి రాములు కే వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవాలకు తొలిఅడుగు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా ::**వనపర్తి లో డిగ్రీ పూర్వ విద్యార్థుల 50 సంవత్సరాల స్వర్ణో త్సవాలమొదటి సమావేశం శనివారం నర్సింగయిపల్లి కొత్త డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్వ విద్యార్థ్లుల సమావేశం జరిగింది. 50 సంవత్సరాలనుండి వనపర్తి లో డిగ్రీ చేసిన విద్యార్థులను ఏకం చేసి, చదువు చెప్పిన గురువులు మరియు విద్యార్థులు, పాల్గొన్న ఈ మొదటి సమావేశంలో పలుఅంశాలపై చర్చించడం, స్వర్ణోసత్సవా ల నిర్వహణ, కమిటీ లు మరియు ఫైనాన్స్, అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, గులాంహుస్సేన్ లెక్చరర్, కమిటీ చెర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పూర్వ విద్యార్థులు వెంకటేష్, కృపనందగౌడ్, మద్దిరాల విష్ణు వర్ధన్ రెడ్డి, తోట బాలరాజు,తదితరులువున్నారు.

# నేడు పూలే అంబేడ్కర్ జ్ఞానమాల ప్రారంభం

### ప్రారంభకులు, పరికిపండ్ల నరహరి, సీనియర్ ఐఏఎస్

### మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ,

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** బాబాసాహెబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన,భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు గడుతున్న సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ఆదివారం ఉదయం పదిగంటలకు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్, ఎస్, వరుణ్ కుమార్, సింగరేణి ఆర్ జి, వన్ ఏరియా హాస్పిటల్ అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, కిరణ్ రాజ్ కుమార్, మంచిర్యాల ఏసిపి, ఆర్, ప్రకాష్, గోదావరిఖని వన్ టౌన్, సిఐ, ఏ ఇంద్రసేనారెడ్డి, తోపాటు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు వివిధ రాజకీయ వాటిలో నాయకులు కార్పొరేటర్లు, పాల్గొంటున్నట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి, సతీష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద, మహేందర్,తెలిపారు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ,పూలే అంబేద్కర్, జ్ఞానమాల, కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు



# ఘనంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

**అధిక సంఖ్యలో ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పట్టభద్రులు**

**పట్టభద్రులైన యువతి యువకులు కోసం పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చిన మద్దెల దినేష్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ - నిజామాబాద్ - కరీంనగర్ - మెదక్ జిల్లాలో ఫిబ్రవరి జరగనున్న ఎన్నికల సంబంధించి పట్టభద్రులైన ఓటరు నమోదు ప్రక్రియ గోదావరిఖని లోని 33వ డివిజన్ లో మద్దెల దినేష్ ఆధ్వర్యంలో ఉచిత ఓటర్ నమోదు కార్యక్రమం డిజిటల్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్ %-% మెదక్ జిల్లాల పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు పట్టభద్రులు 33వ డివిజన్ లో యువతి యువకులు వంద మందికి పైగా రావడం జరిగిందన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లక్షల్లో గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సరైన ప్రచారం లేక చాలామంది ఓటరుగా దరఖాస్తు చేసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. పట్టభద్రుల విద్యార్హతల ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, ఫోటో తదితర వివరాలను సేకరించి ఓటరు నమోదు ప్రక్రియను పూర్తిచేసామన్నారు. 2021 అక్టోబరు 31 వరకు డిగ్రీ పూర్తిచేసిన వారు ఓటరుగా అర్హులు అని వారివి అన్ని ఓటర్ నమోదు చేశామని పేర్కొన్నారు. ఓటు హక్కు డిగ్రీ పూర్తి అయిన వారు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని పట్టభద్రుల కొరకు పోరాడే వ్యక్తిని ఎమ్మెల్సీ గా ఎన్నుకోవాలని యువతకు మద్దెల దినేష్ పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని ఓటు నమోదు చేసుకున్నారన్నారు. డిజిటల్ లీగల్ ఆన్లైన్ సర్వీసెస్ సర్వీసెస్ నిర్వాహకులు గంగారపు ప్రసాద్, నరేష్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు. ఇంకా ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ యువకులు ఏం. శ్రీనివాస్, బొడ్డు వేణు, గాంగరపు ప్రసాద్, ఏం. గౌస్, పేర్క శ్రీనివాస్, రామచంద్ర, శనిగరపు ప్రసాద్, మండల శ్రీనివాస్, కృష్ణ, లావణ్య, సమత, పాల్గొన్నారు.

# ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ మందమర్రి. మండలం నవంబర్ 30. :** మందమర్రి పట్టణం,చెన్నూరు శాసనసభ్యులు,కాక ఫౌండేషన్ చైర్మన్ వివేక్ వెంకటస్వామి,జన్మదిన వేడుకలను మందమర్రి పట్టణం శ్రీపతి నగర్ లో 15 వ వార్డు,శ్రీపతి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిమల్ల నర్సింగ్ ఆధ్వర్యంలో...కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా..జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎద్దు వెంకటాద్రి,భోగి వెంకటేశ్వర్లు,కుండే రామకృష్ణ,పోలు సంపత్,శనిగారపు చంద్రయ్య, సుద్దాల రాజ్ కుమార్,నుగునూరి రాధా,మారుమాండ్ల రంగయ్య,గోనె గోవర్ధన్,రామసాని సురేందర్,ఎనగందుల సమ్మయ్య,ఇనగందుల వెంకన్న, మార్త తిరుపతి,వెంకటేశ్వర్లు,నాతారి నారాయణ.ఎండి నయీమ్ లు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే !



**అగ్ని ధార న్యూస్. మందమర్రి. మండలం నవంబర్ 30. :** సింగరేణి సోషల్ మీడియా మాధ్యమాల క్యూ-ఆర్ కోడ్ లను విడుదల చేసిన సింగరేణి ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్

సింగరేణి భవన్,నవంబర్ - 30-2024. సింగరేణికి సంబంధించిన ప్రగతి,సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా.. సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్ స్టాగ్రామ్,ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ,నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాలకు మరింత ప్రచారం, వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో,వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు,స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి,పర్సనల్ జి.వేంకటేశ్వర రెడ్డి,చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్. డి.సుభానీ పాల్గొన్నారు.

# ఆర్ జీ -1 అధికారులతో సమావేశం

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా జిఎం కార్యలయం నందు గుర్తింపు సంఘం ప్రతినిధులతో మరియు ఆర్జీ.1 వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ.1 జిఎం లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగినది. దీనికి జి.ఎం సానుకూలంగా స్పందించడం జరిగినది. ఇట్టి సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యల మీద చర్చించడం జరిగినది. ఎజెండా అంశాలు ముఖ్యంగా ఓసిపి-5 లో ఫిట్టర్ లు, ఎలక్ట్రిషన్స్ మరియు మజ్దూర్ ల సంఖ్య తక్కువగా ఉన్నందున పెంచాలని , అదేవిధంగా షావెల్స్, డోజర్స్, డంపర్ లు, లోడర్లు మరియు వాటర్ ట్యాంకర్లు ఓసిపి 5 లో కొత్తవి తెప్పించగలరని, ఏరియా వర్క్ షాప్ పిట్టర్లు, ఎలక్ట్రీషియన్ లు, ఇద్దరు ఎలక్ట్రికల్ సూపర్వైజర్ లు మరియు జనరల్ మజ్దూర్ సంఖ్య తక్కువగా ఉన్నందున , వాటి సంఖ్య పెంచాలి, టెండాల్ ప్రమోషన్లు ఇవ్వాలి, వెల్డర్ల సంఖ్య పెంచాలి, జీడికే 11 ఏ లో నాలుగో సీం 2వ డిప్ నందు చైర్ సిస్టం మ్యాన్ రైడింగ్ ఏర్పాటు చేయాలి. ఎందుకంటే గత సంవత్సరం నుండి ఇట్టి పనులు జరుగుతున్న పూర్తి కాలేదు. పనులు తొందరగా పూర్తి చేయాలి. అదేవిధంగా ఎల్ హెచ్ డి సెక్షన్ లో గాలి సరిగా లేదు, వెంటిలేషన్ పెంచాలి. సి.ఎస్.పి వన్ లో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడంతో పాటు ఐదుగురు టెండాల్ కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలి. జియం .ఆఫీస్ లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల కోసం తల్లి పిల్లల సంరక్షణ కోసం రూమ్ (క్రెచ్ రూం లు) ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది, అదేవిధంగా ఇద్దరు ఆయాలను ఏర్పాటు చేయాలి.



రీజనల్ అనాలిటికల్ ల్యాబ్ నందు ఉన్న రూము లలో స్లాబ్ కూలుతుంది, వాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలి. అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించాలి. ఎక్స్ప్లోరేషన్ డిపార్ట్మెంట్ మరియు రీజినల్ ల్యాబ్ కలిపి కంపెనీ చే క్యాంటీన్ ఏర్పాటు చేయాలి. జీడికే 2 ఇంక్లైన్ లో ఎస్డీఎల్ యంత్రాలు కాల పరిమితి ముగిసినందున, కొత్తవి తెప్పించగలరు. అదేవిధంగా స్టవింగ్ బంకర్ రిపేర్ చేయించాలి. యాష్ పూర్తి స్థాయిలో నింపాలి, నాణ్యతతో కూడిన స్టవింగ్ మెటీరియల్ ను సరఫరా చేయించగలరని, ఏరియా హాస్పిటల్ లోని మెడికల్ స్టోర్ రూమ్ లో అధిక వేడి వల్ల మెడిసిన్స్ ఖరాబ్ అవుతున్నందున, కొత్త ఏసీలు మరియు ఫ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా స్టాఫ్ నర్సులు పారామెడికల్ సిబ్బంది, స్కావెంజర్లు మరియు జనరల్ మజ్దూరీర్ ల సంఖ్య పెంచాలి. జీడీకే వన్ ఇంక్లైన్ లో మహిళ కార్మికులకు స్టవింగ్ బంకర్ వద్ద పనిచేస్తున్న వారికి బాత్రూములు మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా వారిని మైన్ నుండి బంకర్ వరకు వాహన సౌకర్యం కల్పించాలి. మైన్ నుండి మేగ్జిను కు పోయే దారిలో రోడ్డు ఉన్నందున, కార్మికుల కు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. సివిల్ డిపార్ట్మెంట్లో జనరల్ మజ్దూర్ ల సంఖ్య పెంచాలి. సివిక్ లో కాంట్రాక్ట్ కార్మికులు సరిగా పనిచేయడం లేదు, వారిని ఒక కాలనీ నుండి ఇంకో కాలనీకి మార్చాలి. అదేవిధంగా కాంట్రాక్టర్ కూడా వారిని సరిగా పని చేయించడం లేదు. అదేవిధంగా క్వార్టర్లలో చెత్త, మట్టి కుప్పలు పేరుకుపోయి ఉన్నవి, వాటిని తొలగించాలి మరియు క్వార్టర్స్ రిపేర్లు చేయించాలి ని తెలియ జేసారు. ఈ సమావేశంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరి స్వామీ, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎజియం ఐ.ఇ.డి ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఆంజనేయులు ,ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజెంట్స్ చిలక శ్రీనివాస్, రమేష్, పర్చేజ్ అధికారి బీమ్లా, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, , డి.వై.ఎస్.సి వరప్రసాద్, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, వెంకట రెడ్డి, మాదన మహేష్, వెంకటేష్, రాజు, మల్లిఖార్జున్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి

**ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ని సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి**

**అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ఫరీద్ ని శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ గారి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పాల్గొని పదవీ విరమణ పొందిన ఎస్ఐ ని కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు పదవీ విరమణ పొందిన షేక్ ఫరీద్ ఎస్ఐ 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 41 సంవత్సరములు,7 నెలలు



విధులను నిర్వర్తించడం జరిగింది. 1987 సంవత్సరం లో ముఖ్యమంత్రి సౌర్య పతకం మరియు 2021 సంవత్సరం లో సేవా పతకం ను పొందారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఆర్ సుందర్, ఏ ఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా.. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 30. :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు, నిత్యకృషివలుడు పేదల పెన్నిధి బడుగు వర్గాల ప్రియతమ నాయకుడు, అభివృద్ధి రథ సారధి గడ్డం వివేక్ వెంకట్ స్వామి జన్మదిన వేడుకలు భీమారం మండల కేంద్రం లో మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకులు పోడేటి రవి,భీమారం అధ్యక్షులు మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూక్యా తిరుమల - లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ రాజ్ కుమార్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాసరి సంపత్, మాజీ సర్పంచ్ అనపర్తి రమేష్, సీనియర్ నాయకులు ఉస్కుమల్ల శ్రీనివాస్, ఎల్పుల శ్రీనివాస్, గుండు తిరుపతి, కోట రవి, అశోక్, శ్రవణ్, బోయిరి లక్ష్మణ్, విజయ్, ఫకృద్దీన్,ఆధ్వర్యంలో..భీమారం హనుమాన్ టెంపుల్ కి వెళ్లి వివేక్ వెంకటస్వామి సార్ పేరు మీద అర్చన చేపించి భీమారం బస్టాండ్ లో అందరి చేతుల మీద భారీ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఉస్కుమల్ల చెందు, బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో.. నిరుపేద వృద్ధులు, హామలీలకు బ్లాంకెట్లు పంపిణి చేయడం జరిగింది.

# మందమర్రి పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 30. :** మంచిర్యాల జిల్లా: మందమర్రి పాత బస్టాండ్ చౌరస్తా నుండి, రామన్ కాలనీ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు, రోడ్డు వెడల్పు నిర్మాణ పనులను అధికారులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న రోడ్డుకు ఇరువైపుల 50 ఫిట్ల వెడల్పుతో నూతన రోడ్డు నిర్మాణం చేసేందుకు అధికారులు పనులను చేపడుతున్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా కొంత మంది వ్యాపార సముదాయాల ముందు ఉన్న షెడ్లు,గోడలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తొలగించారు. ఈక్రమంలో కొందరు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణ పనులను నిలిపి వేయాలని చెప్పారని కాంట్రాక్టర్ ను మున్సిపల్ అధికారులను మభ్యపెట్టడం తో పనులు నిలిపివేసినారు అధికారులు. రోడ్ వెడల్పు పనులు నిలిపివేయడం తో వ్యాపార సముదాయాల ముందు తీసిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందమర్రి లో జరుగుతున్న రోడ్ వెడల్పు పనులపై చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కోరుతున్నారు.

# ఘనంగా వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 30. :** మందమర్రి పట్టణంలో చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పుట్టినరోజు సందర్భంగా మందమర్రి మార్కెట్లోని,సింగరేణి హైస్కూల్లో ఉన్న మనోవికాస్ స్కూల్లో విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ... వివేక్ వెంకటస్వామి మచ్చలేని వ్యక్తి అని వారి కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల కొరకే పోరాటం చేసే మనస్తత్వమని వివేక్ వెంకటస్వామి, మొదటి నుండి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు బెంచీలు ప్రతి వార్డులలో బోర్లు వేయించడం జరిగిందని, వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగా అయిన తర్వాత.. ఈ మార్నింగ్ వాక్ లో ప్రతి వార్డు తిరుగుతూ.. ఆ వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని అధికారులతో మాట్లాడి, అప్పటికప్పుడే పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటూ, చెన్నూరు నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకు వెళ్తున్న నాయకుడు వివేక్ వెంకటస్వామి. చెన్నూరు నియోజవర్గ అభివృద్ధి వివేక్ వెంకటస్వామితో సాధ్యమని మందమర్రి పట్టణంలో ప్రజలకు వాటర్ సమస్య ,డ్రైనేజ్ సమస్య ,రోడ్ల సమస్య ఉండొద్దని అనేక నిధులు తెప్పించి, మందమర్రి పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది, అని వివేక్ వెంకటస్వామి ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో.. అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని,ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్ ,మహిళా, పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజని, మంద భాస్కర్,గోగుల రాజయ్య, సంగి సదానందం,పైడిమల్ల నర్సింగ్, కనకం రాజు , మంకు రమేష్, రాచర్ల రవి, నామిని ముత్తయ్య,మహంతి, అర్జున్ రావుల, శ్రీనివాస్, బుర్ర ఆంజనేయులు గౌడ్, ఆకారం రమేష్, పిండి ఐలయ్య ,కడారి వీరస్వామి, జమాల్పూర్ నర్సోజి, కడలి శ్రీనివాస్, రేగుల శ్రీనివాస్, తిరుమల్, ఎర్ర రాజు, దుర్గం ప్రభాకర్ ,కొలిపాక సదానందం, జావిద్ ఖాన్ ఎండి ఇసాక్, రాయబారం కిరణం, వీరన్న బండి శంకర్ శ్రీనివాసు, అందుగుల లక్ష్మణ్ ,డాక్టర్ లింగన్న, వేటూరి సత్యనారాయణ, ఎండి సుకూరు, రాచర్ల గణేష్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, స్వరూప, కవిత ,సమత శంకరు జంగాపల్లి రాజేష్, సామ్యూల్ లక్ష్మణ్ పిడుగురాళ్ల వెంకన్న, గజ్జల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది

### ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : తెలంగాణ రాష్ట్రములో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా భూత్పూర్ అమిస్తాపూర్ గ్రౌండ్ లో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పండుగ బహిరంగ సభలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం,రైతు ప్రభుత్వం, దేశ చరిత్రలో ఒక ఆర్థిక సంవత్సరంలో 28వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది.ఇది చరిత్రలో ఎక్కడ జరగలేదు.రుణమాఫీ 17,869 కోట్లు.దాన్యం కొనుగోలు 15,587 కోట్లుఉచిత కరెంటు 1004 కోట్లు.పెట్టుబడి సహాయం 7625 కోట్లురైతు భీమా రైతు భీమా 1455 కోట్లు.



పంట బీము 1300 కోట్లు.దీని కారణంగానే రైతులు పండగ చేసుకుంటున్నారు.గత ప్రభుత్వంలో విదేశాలనుంచి ఉన్న వ్యవసాయ టెక్నాలజీని కెసిఆర్ వారి బంధువులకు మాత్రమే ఇవ్వడం జరిగింది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి దేశ విదేశాల నుండి ఉన్న టెక్నాలజీ ప్రజలకు పంచడం జరుగుతుంది.మే నెలలో రైతు పెట్టుబడి కోసం 7625 కోట్లు ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మూడు నెలల్లో మళ్లీ రుణమాఫీ ద్వారా రైతుల కోసం 18 వేల కోట్లు ఇచ్చి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ గత పది సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకున్నాడు.కానీ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,కొడంగల్ ఎత్తిపోతల పథకం,పెండింగ్లో పెట్టాడు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా బిడ్డ కాబట్టి,ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడం జరుగుతుంది.వ్యవసాయ ప్రదర్శన గత పది సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదు ప్రతి గ్రామం నుండి రైతులను తీసుకొచ్చి చూపించడం జరుగుతుంది దేశంలో మొట్టమొదటిసారిగా వరి పంట పండించిన పంటకి బోనస్ ఇవ్వడం అది కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# పదవి విరమణ పొందుతున్న అధికారికి ఘనంగా సన్మానం



**అగ్నిధార న్యూస్. మందమర్రి .నవంబర్ 30.** : మందమర్రి ఏరియ, స్థానిక ఇల్లందు క్లబ్ లో జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం లో సాంబశివారెడ్డి, ఈ అండ్ ఎం డిపార్ట్మెంట్ (డిప్యూటీ సూపరింటెండెంట్) %డ% పర్చేస్ డిపార్ట్మెంట్ దామోదర్, (ఆఫీసు సుపరింటెండెంట్) గా విధులు నిర్వహిస్తు ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా... ఏరియా ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు.పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియాకు వీరు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ సీనియర్ అధికారులు,హెచ్. ఓ.డీ.లు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసి రైతు సంబరాలు జరుపడం సిగ్గు చేటు



### మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కాంగ్రెస్ సర్కారు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ రైతులకు నయా పైసా న్యాయం చేయకుండా రైతు పండగ చేయడం హాస్యాస్పదంగా ఉందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రైతుల కోసం చేస్తుంది రైతు పండగ కాదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే దండగాని మండిపడ్డారు. రైతు పండగ కోసం రైతులు ఎవ్వరూ రావడానికి ఇష్టపడట్లేదని తమను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఫైర్ అయ్యారు. కడ్తాల్ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు పంటలు పండించిన ఇంతవరకు రైతుబంధు రాలేదని మండిపడ్డారు. దీనికి తోడు పాడి రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ బ్రోకర్ మాటలేనని అధికారంలో వచ్చినంక కూడా అదే బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. పండగ రాకముందే పండగ చేసుకోవడం కాదని రైతులకు ఏమిచ్చినవో చెప్పి తర్వాత పండగ చేసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో తాము దిగిన సెల్ఫీలను చూసి అయినా రేవంత్ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. రైతు పండగ కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు ఎవరు రావడానికి సుగుముఖంగా లేరని రైతు పండుగకు రావాలని ఏవోలు రైతులను బతిమిలాడుకుంటున్నారని తెలిపారు. అది కెసిఆర్ అధికారంలో ఉండంగా రైతులకు ఒక్క పిలుపు ఇస్తే లక్షలాది సంఖ్యలు వచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, సులోచన సాయిలు, భాగ్యమ్మ, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ, అశోక్ మహేష్, రామచంద్రయ్య, రవి, శ్రీను కుమార్, జంగయ్య, హంజాద్ మోబిన్, చందు, శ్రీశైలం, జగన్, సక్రు, నరేష్, యాదయ్య, రాములు, శ్రీశైలం రామచంద్రి కృష్ణ శ్రీకాంత్ అంజి సుదర్శనమ్మ, ఎల్లయ్య, గౌరమ్మ, మల్లయ్య, దేవుల పుల్లయ్య, నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# శానబండ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవము



**అగ్నిదారన్యూస్ : ఎండపల్లి** : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని శానబండ గ్రామంలోని ఎస్సి వాడలో పౌరహక్కుల దినోత్సవ ము మండల తాసీల్దార్ రవి కాంతు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి అదికారి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక అసమానతలు లేకుండా అందరూ ఐక్యంగా ఉండాలని అంబేద్కర్ ఆలోచన విదానంను అనుసరించి అంటరాని తనమును రూపుమాపలని అందరూ సమానమే అని ఆనాడు డా ! బి ఆర్ అంబేద్కర్ అన్నారు వారి ఆలోచన విదానంతో భారత రాజ్యాంగాన్ని అనే కదేశాల రాజ్యాంగాలను పరిశిలించి మన దేశంలో మనకు అనుకూలంగా ఉండే విధంగా రూపొంది%శీ%చారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల స్థాయి అదికారులు ,,మండల పరిషత్తు అభివృద్ధి అదికారి ,ఎంపీఓ శ్రీనివాస్, ఎమ్ఎఓ,ఏఎన్ఎమ్

రెవేన్యూ అధికారి ,అవినాశు ,ఏపిఎమ్ చంద్రకల , ఎస్సి హస్టల్ వార్డెన్ ,ఎండపల్లి ,వ్యవసాయ విస్తరణ అదికారి పోలీస్ శాఖవారు ,పంచాయతీ కార్యదర్శి , స్థానిక నాయకులు గాద%శీ% భాస్కర్, శానబండ గ్రామస్తులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాట కార్యక్రమం

### భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : ప్రజా పాలనలో గురుకుల పాఠశాలలు సందర్శించడానికి అనుమతుల నిరాకరించడం సిగ్గుచేటు అని దారమోని గణేష్,అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో గురుకులాల సమస్యలను గాలికి వదిలేశారు.సిద్ధమో నరేష్ గౌడ్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించడం కోసం వెళ్లిన బి ఆర్ఎస్వి నాయకులను గేటు వద్దే ఆపి లోపలికి అనుమతి లేదంటూ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మరియు సిబ్బంది గేటుకు తాళం వేసి పై అధికారుల ఆదేశాలు ఉండాలని, సెక్రెటరీ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించేది లేదంటూ వాద్వాదానికి దిగడంతో బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న గురుకుల పాఠశాలలో సరైన వసతులు కల్పించలేకపోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందిందని. అదేవిధంగా వరుస గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమని రేవంత్ సర్కారుపై కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు మడ్డి పడ్డారు.ఇందిరమ్మ రాజ్యంలో అంటూనే విద్యార్థి నాయకులను కనీసం విద్యారంగ సమస్యలను మరియు విద్యార్థులని కలుసుకోవడానికి కూడా అనుమతించ కపోవడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునే కనీస హక్కు గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు లేదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కడ్తాల్ బిఆర్ఎస్వి అధ్యక్షుడు సిద్ధమోని నరేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులుపర్వతాలు గౌడ్, కృష్ణ , రాజేష్ పాల్గొన్నారు.

# ఆర్ ఐ ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమం

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ తహసీల్దార్ కార్యాలయం లో ప్రభాకర్ ఆర్ ఐ గా సేవలు అందించి పదవి విరమణ చేస్తున్న సందర్భంగా సన్మాన సభ లో ఆర్ ఐ ప్రభాకర్ ను ఘనంగా సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్ తహసిల్దార్ శ్రీనివాస్ ఉప తాసిల్దార్ విజయ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్ ఐకెపి ఎపిఎం నర్సింలు, ఎంపీ ఓ అంజలి దేవి ఆర్ ఐ రామచందర్ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మండల విద్యాధికారి అంజయ్య మాజీ జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదారినాథ్ పాటిల్,. శ్రీనివాస్ రెడ్డి , హనుమంతు ప్రవీణ్ కుమార్ , కిష్టారెడ్డి , నాగార్జున ,కృష్ణ , అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు ప్రారంభించిన జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాసరావు



గోదావరిఖని బార్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాస్ రావు,న్యాయమూర్తి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ప్రతి 6నెలలకు ఒకసారి మెడికల్ చెక్ అప్ చేసుకోవాలని పిలుపును ఇచ్చారు. ఈ మెడికల్ క్యాంపులో న్యాయవాదులు వారి కుటుంబ సభ్యులు కోర్టు సిబ్బంది మెడికల్ క్యాంపును సద్వినియం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కూడా చెక్ అప్ చేసుకుని ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొటం సతీష్,. ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కమిటీ మెంబెర్స్, సీనియర్, జూనియర్, మహిళా నాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



### మండల అధ్యక్షుడు గా చెన్న కుమారస్వామి

**అగ్నిదారన్యూస్ :: ఎండపల్లి** :గిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారం, ఎన్నికల ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెన పెల్లి సతీష్ కార్యవర్గసభ్యులు ఆధ్వర్యంలో ,నూతన ఎండపల్లి మండల ఎంఆర్పిఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ,ఈ కమిటీకి అధ్యక్షులుగా చెన్న కుమారస్వామి ఉపాధ్యక్షులు గా మామిడిపల్లి సంతోష్ గౌరవ అధ్యక్షు లుగా చొప్ప దండి బుచ్చి లింగయ్య, ముఖ్య సలహా దారుగా మంతెన లక్ష్మణ్ ,అధికార ప్రతినిధులుగా ఆరేల్లి మహేష్ ఉప్పులేటి మారుతి ప్రధాన కార్యదర్శి వడ్కా పురం అశోక్ కార్యదర్శులుగా కనుకుట్ల రఘు వర్దన్ ఎనగందుల సంతోష్ మంతెన సురేష్ సంయుక్త కార్యదర్శిగా బోయిని పవన్ కళ్యాణ్ కార్యవర్గ సభ్యులుగా దూద వంశీ చెన్న ప్రేమ్ సాగర్ లను నియమించడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు

# మంత్రి కొండా సురేఖ మతిస్థిమితం లేని మాటలను వెనక్కి తీసుకోవాలి

### బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ మాట్లాడుతూ,మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతగాక మౌలిక వసతులు కల్పించలేక మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్నా దౌర్భాగ్య కాంగ్రెస్ ప్రభుత్వం.మీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించి ఉంటే ఈ రోజు 48 మంది విద్యార్థులు చనిపోయే పరిస్థితి వచ్చేది కాదు.

ఏ మాత్రం ఇంకిత జ్ఞానం లేకుండా సిగ్గు లేకుండా ఒక అదనపు డీజీపీ స్థాయి హోదాను వదులుకొని పేద విద్యార్థులకు జ్ఞానాన్ని బోధించాలని కేసీఆర్ తలపెట్టిన కార్యదీక్షకు మార్గదర్శకులు అయినటువంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన ఫుడ్ పాయిజన్ లో హస్తము అనడం మీ అంత దౌర్భాగ్య పరిస్థితి ఏది లేదు.డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన నిన్న ఒక మానవత్వం లేని మంత్రి కొండా సురేఖ అర్ ఎస్ ప్రవీణ్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల, పిల్లలను కొన్ని లక్షల మందిని ఉన్నంత స్థానంలోకి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి, అటువంటి వ్యక్తి గురించి మాట్లాడడం మీకు తగదు, బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గారు గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఏ విధమైన మంచి పనులు చేశాడో మీరు ఒకసారి రికార్డు చెక్ చేసుకోవచ్చు అని అన్నారు, మీకు చేతనైతే మీ కాంగ్రెస్ ప్రభుత్వం లో గురుకుల పాఠశాలలలో ఫుడ్ ఫాయిజాన్ గురించి, అదే విదంగా గురుకుల పాఠశాల లో జరుగుతున్న సంఘటనల గురించి మాట్లాడండి అంతే గాని, బడుగు,బలహీన వర్గాల బాగుకోరే ఆర్ఎస్పీ పైన ఇంకొక్క సారి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** : కల్వకుర్తి పట్టణం లోని ఇంద్ర నగర్ కాలానికి చెందిన నార్లకంటి శేఖర్ గత వారం రోజుల క్రితం అనుమద స్పదంగా మరణించడం జరిగింది. బంధుమిత్రుల ద్వారా మిత్ర ఫౌండేషన్ కి తెలియజేయడం జరిగినది.వెంటనే స్పందించి న మిత్ర ఫౌండేషన్ బృందం వారి కుటుంబానికి చేయూతగా ఉండటానికి మిత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరిగినది.ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఐఎన్ టియుసి ఆర్జీ-2 జనరల్ బాడీ సమావేశం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని డిసెంబర్1** :శనివారం స్థానిక 8 ఇంక్లైన్ కాలనీ లోని భవానీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశం ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన యూనియన్ బలోపేతం కోసం ప్రతి ఒక్క నాయకులు పని చేయాలని కోరారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడిన తరువాత పెండింగ్ లో వున్న అనేక హక్కులు సాధించామని అన్నారు. ముఖ్యంగా కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉత్పత్తి ,లాభాలు సాధించటమే కాకుండా కార్మికుల కోసం డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్ల పెంపు, రామగుండం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు , ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు ,కోటి రూపాయల ప్రమాద భీమా , స్థానికులకే 80% ఉద్యోగాలు , సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకంవంటి అనేక కార్యక్రమాలు చెప్పటామని సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువ 796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గార్ల కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల కి కూడా లాభాలలో నుండి 5000 రూపాయలు ఇప్పించామని. అలాగే భవిష్యత్ లో కూడా రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీని తరహా నిర్మాణాలు చేపడతామని అలాగే కార్మికుల చిరకాల వాంఛ అయినా పి ఈ ఆర్ కె ఎస్ మీద ఐటీమినహాయింపు, సొంత ఇంటి కళ వంటి వాటి అమలు పై కృషి చేస్తున్నామనితెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ- 2 బ్రాంచ్ నుండి 400 మంది హాజరు కాగా నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు గౌడ్, ఆక్రమ్, వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, వైస్ ప్రెసిడెంట్లు అక్బర్ అలీ , సదానందం, సెంట్రల్ నాయకులు దశరథం, సంపత్ రెడ్డి ,మార్కండేయ, బత్తుల పోచయ్య , ప్రభాకర్, సత్యనారాయణ, లింగమూర్తి, అనుమాండ్ల నవీన్ కుమార్ , శంకర్ నాయక్, రాజిరెడ్డి, అన్వేష్, బ్రాంచ్ సెక్రటరీలు, పిట్ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చుక్కల కనకమ్మ కు శ్రద్ధాంజలి కట్టించిన రామగుండం ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని డిసెంబర్1** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ 13 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కల శ్రీనివాస్ యాదవ్ తల్లి కనుకమ్మ మరణించగా కనకమ్మ పార్థివ దేహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు.ఈ కార్యక్రమంలో 13 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు మహంకాళి స్వామి వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని చౌరస్తా గడ్డం వివేక్ జన్మదిన వేడుకలు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాకాల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైనరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ హాజరై కేక్ కటింగ్ చేసి నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి కార్యక్రమంలోపి.మల్లికార్జున్,కాల్వ లింగస్వామి, దిటి బాలరాజు, మల్లేష్ యాదవ్,ఆశ్వపతి శివప్రసాద్, నర్సింగ్,తిప్పారపు శ్రీనివాస్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యుదయ కవి నూనె రాజేశంకు పరామర్శ.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన అభ్యుదయ కవి నూనె రాజేశం ఇటీవల సర్జరీ చేసుకున్నారు.వారిని రామగిరి పాత్రికేయులు, నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమం లో ఆర్జీ 1 టీబిజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ పీవీ రావు,బుర్ర తిరుపతి గౌడ్,మల్యాల రమేష్, చింతం కిరణ్, నాయకులు ఒర్రె.సురేష్, తన్నీరు.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా నిర్వహించాలి.

## ఆర్జి 1 జి.యం:నరేంద్ర సుధాకర్ రావు.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ 1 పరిధిలో జరిగే కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రో బాల్,స్విమ్మింగ్ పోటీలను ఘనంగా నిర్వహించాలని రామగుండం ఆర్జీ 1 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం ఆర్జీ 1 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10,11వ తేదిలలో స్థానిక సెంటనరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, త్రో బాల్, స్విమ్మింగ్ పోటీలను విజయవంతం చేయాలని రామగుండం ఆర్జీ 1 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కోరారు.క్రీడా కారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడా కారులు తమ క్రీడా నైపుణ్యని పెంచుకొని ఏరియాకి మంచి పేరు తేవాలని కోరారు. క్రీడాకారుల సమస్యల పై సానుకూలనగా స్పందిస్తూ పరిష్కారానికై హామీ ఇచ్చారు.అలాగే కంపెనీ స్థాయి పోటీలకు తగు ఏర్పాట్లు చేయాలని క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,ఎస్వోటు జి.యం జి.రఘుపతి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు,సివిల్ డి.జి.యం రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఇంచార్జ్ ఏరియా సెక్యూరిటి అధికారి కోల శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహ రెడ్డి,క్లబ్ సెక్రటరి బి.శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ కె.ఎల్.ఎన్.వి.ప్రసాద్, ఇతర క్రీడల కెప్టెన్లు, సీనియర్ క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం 78వ రిఫ్రెషర్ బ్యాచ్ విజేతకు మొదటి బహుమతి.



**అగ్నిధార(రామగిరి మండలం ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ 1 కొత్తగూడెంలో నిర్వహించిన 78వ రిఫ్రెషర్ బ్యాచ్ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం ఆర్జీ 1 ఏరియాలో విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గోపతి రమేష్ ఓవర్ ఆల్ గా మొదటి స్థానంలో నిలిచి అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిఎమ్ సెక్యూరిటీ అధికారి చంద లక్ష్మి నారాయణ మరియు ట్రైనింగ్ అధికారి ఎం.జాకీర్ హుస్సేన్ మరియు జూనియర్ ఇన్స్ట్రక్టర్ కే.సత్య నారాయణ అలాగే ట్రైనింగ్ ఇన్ స్ట్రక్టర్ ఏ.రాజయ్య తోటి సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ వృత్తికే అంకితం ఆమె సేవలు.

## జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్దు మేరిని పదవీ విరమణ కార్యక్రమంలో భాగంగా 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే ఆమె అంకితమని ఆమె సేవలు ఘనీయమని పెద్దపల్లి జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణారావు అధ్యక్షతన జరగగా ప్రతి పాఠశాలలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాలు పూలుమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు కొమురయ్య(రామగిరి), ఇరుగరాళ్ల ఓదెలు(ముత్తారం), దాసరి లక్ష్మి(మంథని), టి.విమల(పాలకుర్తి) హెచ్.ఎం లు తూము శోభన్ రావు,లక్ష్మి, పద్మారాణి,మోసం శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్న ఏటీఆర్ హైస్కూల్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్** :మండలకేంద్రంలోని ఏటీఆర్ ఉన్నత పాఠశాలలో ఘనంగాస్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడంజరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గా పి. శివ ప్రసాద్ ,విద్యాశాఖమంత్రిగా ఎన్ సాహితి, క్రీడా శాఖ మంత్రిగా ఆకాష్,ఎడ్యుకేషనల్ కమిష ఓనర్ గా సుమలత,ఆర్జేడీ గా హర్షిత,కలెక్టర్ గా ఎస్ అక్షయ,జాయింట్ కలెక్టర్ గా ఎల్ తేజ,డీఇఓ గా ఆర్ అశ్విని,ఎంఈఓ గా యు. రిషిత,ప్రధానోపాధ్యానిగా ఐశ్వర్య విధులు నిర్వహించడంజరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అంజి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల విద్యార్థులలో స్టేజిఫియర్ తొలిగిపోయి,నాయకత్వలక్షణాలు,క్రమశిక్షణ అలవడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయరాజ్ ,బలరాజ్ జి,మహేష్,శివ కుమార్, లక్ష్మణ్,చందూలాల్, ఆంజనేయుల ు,పిఈటిరుణ ్,జీజీరాణి,రాఘుఎ ేంద్రమ్మ,లావణ్య,అనిత,పద్మ,నిర్మల,సభా,నఫీజా,శ్రీలత,జ్యోతి,మైమూద్,ఎజాస్,అన్వర్ పాల్గొన్నారు.

# రైతులను ముంచే సంబరాలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్** :మహమ్మదాబాద్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతూ సంబరాలు కాదు రైతులను ముంచే సంబరాలు అని మండిపడ్డారు. తక్షణమే రైతులకు క్షమాపణలు చెప్పాలి అని అన్నారు బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన నోటితో చెప్పినా మాటకు విలువ ఎంత వరకు ఉంది అని అన్నారు రైతు బరోసా 15.000 వేలు ఎక్కడ, రైతు రుణమాఫీ ఎక్కడ,రైతు భీమ ఎక్కడ,రైతు కూలీలకు 12.000 వేల అర్థిక సహాయం ఎక్కడమహాలక్ష్మి పథకం 2500 రూపాయలు ఎక్కడ ఇచ్చారో చెప్పలి అన్నారు.రైతుల దగ్గర వరి పంట కొనుగోలు చేసేది కేంద్ర ప్రభుత్వం. రైతుకు గిట్టుబాటు ధరలు ప్రకటించడంతో పాటూ ఎరువులు కూడా సబ్సిడీ ఇస్తు పీఎం కిసాన్ సమ్మన్ నిధి తో రైతులకు ఆసరాగా ఉంటుంది కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నేతలు రోజుకో మాట పూటకో పాట పాడుతూ రైతులను నిత్యం మోసం చేస్తున్నారు. కాబట్టి పాలమూరు జిల్లా రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. మహమ్మదాబాద్ మండలంలో పోలీసులుముందుస్తు అరెస్టు చేసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ. మూసా నరసింహా. గుళ్ల శ్రీనివాస్. కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు కవాటి నర్సింలు. హరి ప్రసాద్. పవన్. కుర్వ మల్లేష్. చంద్ర శేఖర్. విక్కీ. రాఘవేందర్ గౌడ్.తదితరులు ఉన్నారు.

# రైతు పండుగ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ దగ్గర నిర్వహిస్తున్న రైతు పండుగ బహిరంగ సభకు మండలంలోని 13 గ్రామపంచాయతీలు, అమనగల్లు మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ నాయకులు, రైతులు తరలివెళ్లారు. ఈ వాహనాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారాని ఆయన అన్నారు. తరలివెళ్లిన వారిలో పీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మ, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, నిట్ట నారాయణ, జిల్లా నాయకులు ఎగిరిశెట్టి సత్యం, మండల పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, ఏఎంసీ డైరెక్టర్లు వస్సుల శ్రీశైలం, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాణిక్ ప్రభు వీధి మాణిక్ ప్రభు మందిర్, హనుమాన్ మందిర్ లో హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా గణపతి సరస్వతి గురువు గౌరీ గాయత్రి మృత్యుంజయ మంత్రం తో పాటు శ్రీ శివ అష్టోత్తర శతనామావళి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం శ్రీ అష్టాదశ సోత్రం లింగాష్టకం హనుమాన్ ప్రార్థన హనుమాన్ చాలీసా పారాయణం భజన కార్యక్రమం శివశక్తి మండల అధ్యక్షులు ఎం పల్లి సంగమేశ్వర్ అధ్యక్షతన మరియు పెద్దలు బుచ్చప్ప సార్ నర్సింలు గారు సమక్షమున జిల్లా శివశక్తి అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తి గురించి హనుమాన్ చాలీసా గురించి చెప్పడం జరిగినది కార్యక్రమంలో మాణిక్ ప్రభు వీధి స్త్రీలు పురుషులు పిల్లలు పాల్గొనడం జరిగినది

# పదవి విరమణ పొందిన హిందీ ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

## మహమ్మదాబాద్ పాఠశాలలో 14 సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయురాలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్బీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్ లో పనిచేస్తున్న హిందీ గ్రేడ్ వన్ ఉపాధ్యాయురాలు శ్రీమతి టి. ప్రవీణ బాయి 24 సంవత్సరాలు హిందీ ఉపాధ్యాయురాలుగా మహమ్మదాబాద్ పాఠశాలలో 14 సంవత్సరాలుగా పనిచేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జి. మదన్మోహన్ యాదవ్, జిల్లా కార్యదర్శి జి సుధాకర్ రెడ్డి గౌరవ అధ్యక్షులు శ్రీ బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సిపిఎస్ సమస్యను కూడా త్వరలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి రద్దు చేయిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ ఎంఈఓ రాజు నాయక్ టిఆర్టియు మండల అధ్యక్షులు బి. భీం రెడ్డి, గండీడ్ టిఆర్టియు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టి.ప్రవిణ బాయి పదవి విరమణ పొందిన నేపథ్యంలో వారికీ శనివారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా పూలమాలలతో శాలువాతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు ఈ పాఠశాలలో చాలాకాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయురాలును సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com